ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.10.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ నది సుందరీకరణను తాము వ్యతిరేకించడం లేదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలనే తాము కోరుతున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

2. మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా తరలించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను BRS సిద్దిపేట శాసనసభ్యుడు హరీశ్ రావు ఖండించారు.

3. సిద్దిపేట ,గజ్వేల్ ,దుబ్బాకలలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవనాలను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

4. కేంద్ర పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22న హైదరాబాద్ లోని , జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ –NIRD లో పంచాయతి సమ్మేళనం జరగనుంది.

**కిషన్ రెడ్డి:**

మూసీ నది సుందరీకరణను, పునరుజ్జీవ చర్యలను తాము వ్యతిరేకించడం లేదని , ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తాము కోరుతున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మూసీ నదికి ఇరువైపుల రీటైనింగ్ వాల్ నిర్మించి మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని

ప్రభుత్వానికి ఆయన సూచించారు. మూసీ పరివాహక ప్రాంతాలు గత 30 , 40 సంవత్సరాలుగా నిర్మించిన ఇళ్లను కూల్చివేయవద్దని మాత్రమే తాము కోరుతున్నామని ఆయన అన్నారు. హైదరాబాద్ గాంధీనగర్ డివిజన్ లో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి మురుగునీటి కాల్వ పనులను ఈ ఉదయం కేంద్రమంత్రి ప్రారంభించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైదరాబాద్ నగర అభివృద్ధి మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయకుండా మూసీ సుందరీకరణ సాధ్యం కాదని ఆయన అన్నారు. జీహెచ్ ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులు విడుదల చేస్తున్నందువల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు.

—పీటీసీ హైదరాబాద్

**హరీశ్ రావు:**

మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా తరలించిందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సిద్దిపేట BRS ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. రేపు ఉదయం మూసీ నది నుంచి మొదలుకొని మల్లన్నసాగర్ , రంగనాయక సాగర్‌కు పర్యటించేందుకు తాను సిద్ధంగా ఉన్నా నని అన్నారు. మొట్ట మొదట మూసీ బాధితుల దగ్గరకు, ఆ తర్వాత మల్లన్న సాగర్‌కు వెళ్దామని అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , కొప్పుల ఈశ్వర్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజార్చారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు హయాంలో మూసీలోకి గోదావరి నీళ్లు తెచ్చేందుకు డీపీఆర్ కూడా అప్పటికే

సిదమైందని, మూసీలోకి వ్యర్థాలను తరలించే పరిశ్రమలను ఫార్మా సిటీకి తరలించాలని అనుకున్నామని కూడా తెలిపారు.

**Residential _Ponnam:**

సిద్దిపేట ,గజ్వేల్ ,దుబ్బాకల లో రెండు దశలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు . రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలూ నెరవేరుస్తున్నట్టు ఆయన తెలిపారు. నిన్నరాత్రి సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కేడం లింగమూర్తి పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

- పిటిసి,సిద్దిపేట

**ఎంపీ చామల:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ నదిని ప్రక్షాళన చేయలేక పోయిందని తమ ప్రభుత్వం ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్ లో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన మూసీ జీవ నది అని , ఇది భువనగిరి ప్రజలకు ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. మూసీ కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని , మూసీ నది పరిరక్షణకు ఉద్యమం అవసరమని ఆయన అన్నారు.

-పీటీసీ హైదరాబాద్

**Cast survey:**

త్వరలో ప్రారంభమయ్యే కుల గణన సర్వేకు సహకరించి సరైన సమాచారం అందించాల్సిందిగా రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ప్రజలనుకోరారు. కులగణన కోసం 80 వేల మంది సిబ్బందిని ప్రభుత్వం  నియమించిందని ఆయన తెలిపారు.

-డెస్క్

**రాజన్న సిరిసిల్ల-ధాన్యం:**

ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను పరిశీలించాలని , రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదికను సమర్పించాలని , ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులు , రోడ్ల మీద ధాన్యం ఆరబెట్టకుండా చూడాలన్నారు.

-పిటిసి, రాజన్న

**Yasangi-NLG:**

నల్లగొండ జిల్లాలో , యాసంగి పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పీ.శ్రవణ్ కుమార్ తెలిపారు.. సాగర్ , మూసీ, జలాశ యాల తో పాటు జిల్లాలో 90 శాతం చెరువులలో నీరు సమృద్ధిగా ఉండడంతో గత యాసంగి కన్నా ఎక్కువ దిగుబడులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 2024-25 యాసంగి లో జిల్లాలో 55 లక్షల 83వేలకు పైగా ఎకరాలలో రైతులు పంటలు సాగు చేస్తారని అంచనా వేశామన్నారు.

–పిటిసి, నల్లగొండ

**Bhadradri –Tourist Hub:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని పర్యాటక కేంద్రంగా మార్చడానికి గల అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల జీవనశైలిని సందర్శకులు తెలుసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. దేశ విదేశాల నుండి భద్రాచలానికి వచ్చే పర్యాటకులకు గిరిజన ఆచార , వ్యవహారాలు తెలియజేసేలా ట్రైబల్ మ్యూజియంను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప , నారాయణరావుపేట గ్రామాలలో గిరిజన సంస్కృతికి సంబంధించిన ప్రదేశాలను ఆయన పరిశీలించారు.

–పిటిసి, భద్రాద్రి

**Wildlife comittee:**

మెదక్, కామారెడ్డి జిల్లా సరిహద్దులోని పోచారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత ప్రాంత పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక పర్యవేక్షక కమిటీని నియమించింది. ఈమేరకు కేంద్ర పర్యావరణ , అటవీ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

-డెస్క్

**NIRD:**

….కేంద్ర పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22న హైదరాబాద్ లోని , జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ –NIRD లో పంచాయతి సమ్మేళనం జరగనుంది. అట్టడుగు స్థాయి నుంచి సేవల విస్తరణ , సరళతర జీవనం అనే అంశాలను చర్చించేందుకు ఈ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతోపాటు , గుజరాత్,

జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు.

-ప్రెస్ నోట్

**Rains –Rajanna:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట ,ముస్తాబాద్ ఇల్లంతకుంట , చందుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో గత రెండురోజులుగా కురిసిన వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ముస్తాబాద్ మండలంలో అత్యధికంగా 56.34 మిల్లీమీటర్ల వర్షం నమోదయిందని అధికారులు తెలిపారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల

**JURALA:**

ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యాం ఏడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో , జూరాల ప్రాజెక్టుకు 34 వేలా 420 క్యూ సెక్కుల నీరు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 9.316 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

–స్ట్రింగర్ మహబూబ్ నగర్

**Bhadradri:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం -ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని పోలీస్ శాఖ ,రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. విద్యార్థులతో పాటు , యువ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఈ పోటీలలో పాల్గొనాలని

ఆయన కోరారు. పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను చాటే విధంగా, ఇటీవలి కాలంలో తీసిన మూడు ఫోటోలు , లఘు చిత్రాలు రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు.

– పిటిసి, భద్రాద్రి

**Sports –NLG:**

తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడలలో అగ్రగామిగా నిలిపేందుకు , రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. క్రీడాకారులకు తమ ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తున్నదని ఆయన తెలిపారు. గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల అవగాహన కల్పించి , వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్టు మంత్రి చెప్పారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా క్రీడా జ్యోతి ర్యాలీ నిన్న సాయంత్రం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. మంత్రి వెంకటరెడ్డి ,జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి తో కలిసి క్లాక్ టవర్ వద్ద క్రీడా జ్యోతిని అందుకున్నారు.

–పిటిసి, నల్లగొండ

**PRO Kabaddi….**

…... హైదరాబాద్ లో ఈ రోజు నుంచి , ప్రో కబడ్డీ లీగ్ సీజన్ -11 ప్రారంభమవుతుంది. రాత్రి 8 గంటలకు గచ్చి బౌలి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో టైటాన్స్ జట్టు బెంగళూరు జట్టుతో తలపడుతుంది.

-పిటిసి, హైదరాబాద్

**రాజన్నసిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ,మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ రోజు పర్యటిస్తారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం , సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ , ఈరోజు వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి, కోనరావుపేట, గంభీరావుపేట మండలాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొంటారు.

–పిటిసి, రాజన్న సిరిసిల్ల